ఎమ్మెల్యేను పరామర్శించిన మంత్రి



ఎమ్మెల్యే జీఎంఆర్‌ను పరామర్శిస్తున్న మంత్రి పొంగులేటి తదితరులు

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట)/ జడ్చర్ల, సెప్టెంబర్ 12: దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల మృతిచెందాడు. గురువారం ఎమ్మెల్యే స్వగ్రామం దమగ్నాపూర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి, అలాగే రాంరెడ్డి కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే జీఎంఆర్, కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. అలాగే తిమ్మాజిపేట మండలం ఆవంచలో మాజీమంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించడానికి వెళ్తుండగా.. జడ్చర్లపద్ద కలెక్టర్ విజయేందిరబోయి, అదనపుకలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, తాసీల్దార్ సత్య నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి పూలమొక్కలను అందజేశారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి

వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

నారాయణపేటరూరల్, సెప్టెంబర్ 12: మండలంలోని జాజాపూర్‌లో 17 రోజులుగా తీవ్ర తాగునీటిఎద్దడి ఏర్పడిందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని.. లేకుంటే ఖాళీ బిందెలతో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపడుతామని మహిళలు, గ్రామస్తులు గురువారం పంచాయతీ కార్యదర్శి సుమలతకు వినతిపత్రం అందజేశారు. 17రోజుల కిందట భారీ వర్షాలకు గ్రామానికి సరఫరా అయ్యే మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్ బ్రిడ్జి వద్ద వాగులో నీటి ఉధృతికి తెగిపోయింది. అప్పటి నుంచి నీటి సరఫరా లేక తీవ్రఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నా సరిపోవడం లేదని ఆరోపించారు. అలాగే శేర్‌పల్లిలో కూడా నీటి సమస్య ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై ఎంపీడీవో సుదర్శన్‌ను వివరణ కోరగా వాగులో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్నందున పైప్‌లైన్ పనులు చేపట్టలేక పోతున్నామని, నీటి ఉధృతి తగ్గిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీకోఆప్షన్ జావెద్, షర్పుద్దీన్, మున్నీబి, పార్వతి, శ్యామల, సరోజ, కమల, హఫీజాబీ, వాయిదాబేగం, ఫాతీమా, రసుల్‌బీ, నాగుబాయి పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మరికల్, సెప్టెంబర్ 12: అధిక వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలని పేట మాజీ జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించారు. మండలంలో అనేక గ్రామాల్లో పంటలు నష్టపోయాయని, వ్యవసాయశాఖ అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని కోరారు. అధిక వర్షాలతో పంటలు నీట మునిగాయని, కంది, పత్తిపంటలకు భారీగా నష్టం వచ్చిందన్నారు. ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రైతు భరోసా ఇంకెప్పుడిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో రైతుయాదయ్య, నరేశ్, హన్మిరెడ్డి పాల్గొన్నారు.

హక్కులను అమలు చేయాలి

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 12: రాజ్యాంగం కల్పించిన హక్కులను విద్యుత్ యాజమాన్యాలు అమలు పర్చాలని తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కంపెనీ కార్యదర్శి బీచుపల్లి డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్‌నగర్ విద్యుత్ భవన్‌ఎదుట విద్యుత్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడారు. యాజమాన్యాలు ఇచ్చిన టీవోవో 954ని వెంటనే రద్దు చేయాలన్నారు. కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, నాయకులు నారాయణనాయక్, రామకృష్ణ, తిరుపతయ్య, హుస్సేన్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూపై అవగాహన కల్పించాలి

పరిసరాలను పరిశీలిస్తున్న డాక్టర్ రఫీక్

● జిల్లా టీబీ నివారణ అధికారి రఫీక్

నవాబ్‌పేట, సెప్టెంబర్ 12: డెంగ్యూపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా టీబీ నివారణ అధికారి రఫీక్ వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని కారుకొండలో డెంగ్యూ కేసు నమోదైన సందర్భంగా గురువారం గ్రామంలో పర్యటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని వీధుల్లో పర్యటించి పారిశుధ్యం పనులను పరిశీలించారు. ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థుల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం దశరథ్‌నాయక్, కార్యదర్శి రాజు, వైద్య సిబ్బంది రాములు, బాలమ్మ, శ్రీనివాసులు, శరభలింగం పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

నవాబ్‌పేట, సెప్టెంబర్ 12: విశ్వకర్మ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సంఘం మండల నాయకులు భోజయ్యచారి కోరారు. మండలకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సృష్టికర్త రామాయణం, మహాభారతంవంటి మహా కావ్యాలకు ఎన్నోరూపాలను అందించిన విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింహాచారి, వెంకటయ్య, పాండురంగాచారి, శ్రీనివాస్‌చారి, గణేషాచారి, సత్యంచారి, రవిచారి, రాఘవేందర్‌చారి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తేదీ: 12-09-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడమేమనగా నా క్లయింటు శ్రీ ఆరీర్ సంతోష్ తండ్రి ఎ. వెంకటేశమ్, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి, నివాసము: గౌలీగూడ, పూసల బస్తీ, హైద్రాబాద్, తెలంగాణ గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము, మరియు గ్రామ శివారులోని సర్వే నెం. 283/ఇ సందలి ప్లాట్ నెంబరు. 10, విస్తీర్ణము 240 చదరపు గజములు గల ప్లాటుకు నా క్లయింటు యజమాని. పై కనబరిచిన ప్లాటుకు సంబంధించిన లింకు దస్తావేజు నెం. ASGPA NO. 2236/2024, S.R.O. జడ్చర్ల ప్రస్తుతము నా క్లయింటు అధీనములో లేదు. పై కనబరిచిన లింకు డాక్యుమెంటుకు సంబంధించి ఎవరికైనా ఏలాంటి అభ్యంతరాలు, అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి (5) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరిచిన చిరునామాకు తెలుపగలరని ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునైనది.

పై ప్లాటుకు హద్దులు:

తూర్పు: 33 ఫీట్ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాటు నెం.9, **ఉత్తరం:** ప్లాటు నెం.11, **దక్షిణము:** బూరెడ్డిపల్లి శివారులోని సర్వే నెం. 126 యందలి ప్లాటు నెం.12

గోపాల్ ఝవార్, అడ్వకేట్
జడ్చర్ల, సెల్: 9291211196

విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

- *కలెక్టర్ విజయేందిర బోయి*
- *నంచర్ల గురుకులం, హెల్త్ సబ్‌సెంటర్, జీపీ ఆకస్మిక తనిఖీ*

హెల్త్ సబ్‌సెంటర్ వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్త చేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహ్మదాబాద్, సెప్టెంబర్ 12: గురులకు విద్యార్థుల ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం మండలంలోని నంచర్లలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, హెల్త్‌సబ్ సెంటర్, జీపీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, తాగునీటి ఇతర సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య ఉందని విద్యార్థులు తెలిపారు. ఒక అమ్మాయి అనారోగ్యంతో బాధ పడుతున్నట్లు గుర్తించి బాలికకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జీపీ కార్యాలయంలో తనిఖీ చేయగా.. పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని, వర్కర్స్‌కు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెల్త్‌సబ్ సెంటర్‌ను సందర్శించగా.. అప్పటికీ ఇంకా సెంటర్ తెరవకపోవండతో అటెండెన్స్ రిజిస్టర్‌లో సిబ్బంది ఎందుకు సంతకాలు చేయడంలేదని వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో మలేరియా, డెంగ్యూ కేసులు ఏమైనా వస్తున్నాయ అని వివరాలు అడిగారు. ప్రజలకు అందుబాటులో ఉండి సరైనవైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, తాసీల్దారు తిరుపతయ్య, కార్యదర్శి శ్యామ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబరు 12: రోడ్డుప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా జిల్లా స్థాయి సమావేశంలో మాట్లాడారు. నేషనల్ హైవేపై గుర్తించిన బ్లైండ్ స్పాట్‌ల వద్ద రేడియం స్టిక్కర్లతో కూడిన సూచికలు, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 17న ప్రజాపాలన నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా దినోత్సవం ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రిజూపల్లి కృష్ణారావు హాజరై ఉదయం 10గంటలకు జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. మంగళవారం అన్నిప్రభుత్వ కార్యాలయాలు, జీపీల్లో ప్రజాపాలన నిర్వహించాలని ఆదేశించారు. సమావేశాల్లో ఎస్పీజానకి, అదనపు కలెక్టర్లు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా రెవెన్యూఅధికారి రవికుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విజృంభిస్తున్న వ్యాధులు.. పట్టించుకోని అధికారులు

డెంగ్యూతో చికిత్స తీసుకుంటున్న చిన్నారి

ధన్వాడ, సెప్టెంబర్ 12: కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. మండలకేంద్రంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా రోగాలు వస్తున్నాయని, వ్యాధులు సోకిన వారు ప్రైవేట్ దవాఖానలకు క్యూ కడుతున్నారు. మండల కేంద్రంలోని కోటపక్క వీధికి చెందిన ఆదిత్య, గౌరీశంకర్ డెంగ్యూ బారిన పడి నారాయణపేట దవాఖానకు తీసుకెళ్లారు. ధన్వాడలో రెగ్యులర్ డాక్టర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడున్న డాక్టర్ కీర్తి విధులపై నిర్లక్ష్యం వహిస్తుండడంతో దామరగిద్దకు బదిలీ కావడంతో ఇక్కడ ఆయుష్ డాక్టర్‌ను ఇన్‌చార్జిగా నియమించారు. అధికారులు స్పందించి రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని కోరుతున్నారు.

అంగన్‌వాడీలో కనిపించని గుడ్లు..?

ఉజ్జెలి మూడోఅంగన్‌వాడీలో గుడ్లు లేకుండా తింటున్న చిన్నారులు

- నెలరోజులు జరగాల్సిన పోషణ మాస కార్యక్రమాలు..
- 12 రోజులైనా ప్రారంభంకానీ వైనం

మాగనూరు, సెప్టెంబర్ 12 : మండలలోని ఆయా గ్రామాల అంగన్‌వాడీల్లో చిన్నపిల్లలకు గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాల్సి ఉండగా, దాదాపు సగానికి పైగా అంగన్‌వాడీలో గుడ్లు, పాలు, పప్పు, నూనె అందించడం లేదని చిన్నపిల్లలకు వడ్డించే సమయంలో గుడ్లు కూడా అందించడం లేదని చిన్నపిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అంగన్‌వాడీ టీచర్లను అడగగా రెండు,మూడు రోజుల నుంచి రావడం లేదని, వచ్చినా వెంటనే అందిస్తామని సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై ఇన్‌చార్జి సూపర్‌వైజర్ మల్లేశ్వరీని వివరణ కోరగా మక్తల్, నర్వ గ్రామాల్లో ఇప్పుడు పంపిణీ చేస్తున్నారని మాగనూరు మండలంలోని వాగులు ప్రవహిస్తుండడంతో రావడం లేదని రేపటిలోగా పంపిణీ చేసే ప్రయత్నం చేస్తామని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. అలాగే నెల రోజులుగా జరగాల్సిన పోషణ మాస కార్యక్రమాలు 12రోజులైనా ప్రారంభం కాలేదని అడగగా మాకే సమాచారం లేదని ఆమె సమాధానం ఇచ్చారు. మండలంలో ఇన్‌చార్జి పాలన రెండు నెలలుగా కొనసాగుతుండడంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు మాగనూరు మండలానికి ఇకనైనా రెగ్యులర్ సూపర్‌వైజర్ నియమించాలని కోరుతున్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయాలి

ప్రజలకు అన్నదానం చేస్తున్న డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 12: పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు కృషి చేయాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి సూచించారు. గురువారం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణతో రోడ్డు ప్రమాదాలు కాకుండా పరోక్షంగా ప్రజల ప్రాణాలను కాపాడినట్లని సిబ్బందికి సూచించారు. సిబ్బంది సమిష్టిగా కృషిచేయాలన్నారు. అనంతరం ట్రాఫిక్ సిబ్బందికి ట్రాఫిక్ కిట్లను పంపణీ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, ట్రాఫిక్ సీఐ భగవంత్‌రెడ్డి, ఎస్సైలు శంషొద్దీన్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో అన్నదానం

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 12: గణేశ్ ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం సురక్షా గణపతి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎస్పీజానకితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ఏఆర్ అదనపుఎస్పీ సురేశ్‌కుమార్, స్పెషల్‌బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, టూటౌన్ సీఐఎజాజ్‌అహ్మద్, ఆర్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు శారీరక సామర్థ్యం అవసరం

మహబూబ్‌నగర్ , సెప్టెంబర్ 12: పోలీసులకు శారీరక సామర్థ్యం అవసరమని ఎస్పీ జానకి పేర్కొన్నారు. గురువారం జడ్చర్ల పోలీసు శిక్షణా కేంద్రంలో శిక్షణ పోలీసులకు నిర్వహించిన ఎస్‌టీపీఎస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, డీటీసీ వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు, అవుడోర్ ఇన్‌చార్జి ఆర్ఐ రమేశ్ పాల్గొన్నారు.

అనుచిత పోస్టులు చేయరాదు : ఎస్పీ

నారాయణపేట, సెప్టెంబర్ 12: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్‌ఉన్‌నబీ పండుగల సందర్భంగా జిల్లాపరిధిలోని సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదని ఎస్పీ యోగేశ్ గౌతమ్ గురువారం ప్రకటనలో తెలిపారు. విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సామాజిక మాధ్యమాలపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందన్నారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిధంగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాల్లో షేర్‌చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

కౌశిక్‌రెడ్డిపై దాడి అమానుషం

ధన్వాడ, సెప్టెంబర్ 12: బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతోపాటు అనుచరులు దాడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు సునీల్‌రెడ్డి, గోని శ్రీనివాసులు, లక్ష్మారెడ్డి, మురళీధర్‌రెడ్డి, బాల రాజు, మల్లేశ్ గౌడ్ తదితరులు ఖండించారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన గాంధీ దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

కృష్ణ, సెప్టెంబర్ 12 : మండలంలోని ముడుమాల గ్రామంలో దళితులను అవమానించి ఘటనలో ఇంతవరకు చక్రపాణిపై కేసు నమోదు చేయలేదని మండల కేంద్రంలో నిరాహారదీక్ష పూనుకున్నారు. 8వరోజుకు చేరిన అరెస్టు చేయకపోవడం చూస్తుంటే బాధిత దళితులపై ప్రభుత్వవైఖరి నిర్లక్ష్యంగా కనబడుతుందన్నారు. చక్రపాణిని అరెస్టుచేసేవరకు దీక్షలు కొనసాగుతాయన్నారు.

బహుమతులు గెలుచుకోవాలి

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 12: ఆర్టీసీ బస్సులో ప్రయాణించి లక్కీడిప్ ద్వారా బహుమతులు గెలుచుకోవచ్చని ఆర్ఎం శ్రీదేవి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఆర్టీసీబస్టాండ్‌లో ఆగస్టు నెలకు సూపర్‌లగ్జరీ, డీలక్స్‌బస్సుల్లో ప్రయాణించి బాక్స్‌లోవేసి టికెట్లను గురువారం ప్రయాణికులతో లక్కీడ్రా తీయించి విజేతలను ప్రకటించారు.

పీఆర్టీయూ మండల కమిటీ ఎన్నిక

మూసాపేట, సెప్టెంబర్ 12: పీఆర్టీయూ తెలంగాణ మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయులంతా సమావేశమై మండలాధ్యక్షుడిగా కృష్ణమహారాజ్, ప్రధాన కార్యదర్శిగా సురేశ్‌తోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికపై జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌బాబు, ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్‌ప్రెసిడెంట్ నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 12: జిల్లా కేంద్రంలోని స్టేడియంలో శుక్రవారం జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికలు ఉంటాయని అథ్లెటిక్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19, 20వ తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న (అండర్-14,16,18,20) 10వఅంతర్ జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే బాలబాలికలు ఉదయం 9గంటలకు హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 9492177535, 9440656162 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

విధులకు సకాలంలో హాజరు కావాలి

● కలెక్టర్ సిక్తాపట్నాయక్

చిన్నపిల్లల వార్డును పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 12: విధులకు సకాలంలో హాజరై చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం ప్రభుత్వ చిన్నపిల్లల దవాఖానను ఆమె తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో విధులు నిర్వహించే వైద్యులు లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం దవాఖాన పరిసరాలను పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడం గమనించి సిబ్బందికి సూచనలు చేశారు. దవాఖాన ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చిన్నపిల్లల వార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

ప్రకృతి వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం

● అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

నారాయణపేట, సెప్టెంబర్ 12: సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల్య ఆహారం, శారీరక, మానసిక శ్రమ, స్వచ్ఛమైన మనస్సు అవసరమని, ఇది ప్రకృతి వైద్యంతో సాధ్యమని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. పట్టణంలోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో గురువారం ప్రకృతి జీవన విజ్ఞానంపై ఆరోగ్య అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, సిద్ధార్థ యోగా విద్యాలయం, పతాంజలి యోగా సమితి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 14న పట్టణంలో ప్రకృతి జీవనంపై విజ్ఞానంపై ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజలు అధికసంఖ్యలో హాజరై సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్, ఆర్ఆండ్‌బీ డీఈ రాములు, మున్సిపల్ కమిషనర్ సునీత, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, పతాంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు పరామర్శ

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 12 : అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలను అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. అడ్డాకుల చెందిన బీఆర్ఎస్ నాయకుడు సత్యనారాయణరెడ్డి, ఎస్సీ కాలనీకి చెందిన నాయకుడు డానియేలు ఇంటికెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అదేవిధంగా మండలంలోని శాఖాపూర్ నాయకుడు కుర్మయ్యను గ్రామానికెళ్లి పరామర్శించారు. జెడ్పీటీసీ వెంట రైతుబంధు మాజీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, శాఖాపూర్ మాజీ సర్పంచ్ జయన్నగౌడ్, మాజీ ఎంపీటీసీ రంగన్నగౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజాగౌరి, వెంట్రామలుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్, రాము, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సాయం

దేవరకద్ర, సెప్టెంబర్ 12: మండల కేంద్రానికి చెందిన సురేశ్, స్వప్న దంపతుల కూతురు ఇంటర్ పూర్తి చేసుకొని జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నది. విద్యార్థినికి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో వీరారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజుగౌడ్, వీరస్వామి, విష్ణుచారి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

బాలానగర్, సెప్టెంబరు 12: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పరును పట్టుకున్నట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు. గురువారం రాజాపూర్ మండలం చెన్నవెల్లికి చెందిన నాగరాజు సమీపంలోని వాగు నుంచి ఇసుకను టిప్పరులో అక్రమంగా షాద్‌నగర్ వైపు తరలిస్తున్నండగా బాలానగర్ సమీపంలో పట్టుకున్నట్లు తెలిపారు. తదుపరి చర్యలకు టిప్పరు, నిందితుడిని తాసీల్దారుకు అప్పగించినట్లు తెలిపారు.

గ్రామీణ వైద్య విజ్ఞాన సదస్సు

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 12: పట్టణంలోని సాయిబాబా ఆలయ ఆవరణలో గురువారం పేట నియోజకవర్గ గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అథితులుగా హైదరాబాద్‌లోని కేబీహెచ్‌బీ కాలనీకి చెందిన జెన్ హాస్పిటల్ వైద్యులు చాణిక్య, విజయలక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, థైరాయిడ్, మధుమేహం తదితర వ్యాధుల లక్షణాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స విధానాలపై వివరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి జమీర్‌పాషా పాల్గొన్నారు.

రేషన్ డీలరుపై కేసు నమోదు

బాలానగర్, సెప్టెంబరు 12: మండలంలోని గౌతాపూర్‌లో రేషన్ డీలరు శ్రీకాంత్‌పై కేసునమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ దీపిక తెలిపారు. బుధవారంవిజిలెన్స్ అధికారులు గౌతాపూర్‌లోని రేషన్‌దుకాణాన్ని తనిఖీ చేయగా 60కిలోల బియ్యం అదనంగా ఉ